- వ్యవసాయ రంగంలో పెరిగిన ట్రాక్టర్ల వినియోగం
- ట్రాక్టర్లు తిరగబడి తరచూ రైతులు, డ్రైవర్ల మృత్యువాత
- పొలం పనుల్లో 30శాతానికిపైగా వాహన ప్రమాదాలే..
- జాగ్రత్తలు పాటించాలంటున్న నిపుణులు

# అప్రమత్తత, అవగాహనతోనే ప్రమాదాల నివారణ

ట్రాక్టర్‌తో పొలంలో దమ్ము చేస్తున్న రైతు



పెద్దవంగర, డిసెంబర్16: వ్యవసాయంలో సాంకేతిక విప్లవం రావడంతో వాహన, యంత్ర వినియోగం కొనసాగుతున్నది. ఇందులో ట్రాక్టర్ వినియోగం సర్వసాధారణంగా మారింది. దుక్కి దున్నడం, గొర్రుతోలడం, వరినారు దాటించడం, విత్తనాలు, నాట్లు వేయడం, ఎరువులు, విత్తనాల బస్తాలు చేరవేయడం, పంట దిగుబడిని తరలించడం, వ్యవసాయ కూలీలను తీసుకురావడం తదితర పనులెన్నో ట్రాక్టర్ల ద్వారానే జరుగుతున్నాయి. పంట పొలాల్లో వ్యవసాయ పనులు చేస్తుండగా ట్రాక్టర్లు ప్రమాదాలకు గురై రైతులు, డ్రైవర్లు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. దీంతో వారి కుటుంబాల్లో తీరని విషాదం మిగులుతున్నది. అన్నం పెట్టే పంట భూముల్లో అర్థాయుషు దృశ్యాలు హృదయ విధారకంగా కనిపిస్తున్నాయి.

## సీజన్ ప్రారంభం..

పంట పొలాల్లో ముఖ్యంగా వరి నాట్లు వేస్తున్న సమయంలో టాక్టర్లు పల్టీ కొట్టి ప్రమాదాలు జరుగుతున్నాయి. వానకాలం, యాసంగి పొలాల పనుల ప్రారంభ దశలో ట్రాక్టర్ల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలోనే ట్రాక్టర్లు బోల్తా కొట్టడం, పొలాల మధ్య ఉన్న చిన్న చిన్న దారులు, కల్లాల్లో ట్రాలీ అన్‌లోడింగ్ సమయంలో పైన ఉండే విద్యుత్ వైర్లు తాకడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహనాల వినియోగంలో నేర్పుగా ఉండడం, ఇతర జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం యాసంగి పనులు ప్రారంభమై పొలం పనుల్లో ట్రాక్టర్ల వినియోగం మొదలైనందున రైతులు, డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

## ట్రాక్టర్ ప్రమాదాలే ఎక్కువ..

పొలాలు, కల్లాల వద్ద సంభవిస్తున్న ప్రమాదాలపై జరిగిన పలు అధ్యయనాల ప్రకారం.. 30 శాతానికిపైగా ప్రమాదాలు ట్రాక్టర్లతోనే. 4శాతం మంది పిచికారీ, 6 శాతం పవర్ టిల్లర్లు, 9శాతం చాప్ కట్టర్లు, 12శాతం మోటర్లు, పంపుసెట్లు, 14శాతం నూర్పిడి మిషన్లు, 22శాతం జంతువుల సాయంతో నడిపే లేదా ఉపయోగించే వ్యవసాయ పరికాల ద్వారా జరుగుతున్నాయని తేలింది. ట్రాక్టర్లు, పవర్ టిల్లర్ల ద్వారా జరిగే ప్రమాదాలను కలుపుకొంటే 37శాతం ప్రమాదాలు ట్రాక్టర్ల ద్వారానే జరుగతున్నాయని పేర్కొంటున్నారు.

## ప్రమాదాలకు కారణాలు

- దుక్కి దున్నేటప్పుడు, పొలం దమ్ము చేసే సమయంలో మడిలో లోతు అంచనా రాకపోవడంతో చక్రాలు దిగబడి బోల్తా కొట్టడం.
- ఒడ్లు(పొలం గట్లు) ఎక్కించేప్పుడు, దాటించేప్పుడు ఎత్తు, ఒడ్డు మట్టి గట్టిగా ఉందా? వదులుగా ఉందా? అంచనా తెలియక పోవడం.
- పాత బావులు, కాల్వలు, ఏండ్ల కొద్ది ఉన్న నీటి మడుగుల స్థానంలో పొలాలు చేసిన భూముల్లో మట్టి ఊబి లాగా దిగబడేలా మారడం.
- డ్రైవింగ్ సీటు సౌకర్యవంతంగా లేక పోవడం, డ్రైవర్ దుస్తులు, రుమాలు కేజ్ వీల్ , ఇంజిన్ భాగాల్లో ఇరుక్కుపోవడం.
- మద్యం తాగి, అనారోగ్య స్థితిలో ఉన్నప్పుడు నడపడం, త్వరత్వరగా పని పూర్తి చేయాలనే ఒత్తిడికి గురై నడపడం
- ధాన్యం, వస్తువులను అన్‌లోడ్ చేసేందుకు ట్రాక్టరు ట్రాలీని పైకి ఎత్తినప్పుడు విద్యుత్ వైర్లు తగలడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.



పొలంలో బోల్తాపడిన ట్రాక్టర్ (ఫైల్)

## పాటించాల్సిన జాగ్రత్తలు

- సరైన జాగ్రత్తలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు.
- సాంకేతికంగా కూడా అవగాహన కలిగి ఉండాలి.
- ట్రాక్టర్ స్థిరత్వం కోసం ముందు ఇరుసు సుమారు 30-40శాతం బరువుతో, వెనుక ఇరుసు సుమారు 60-80శాతం బరువుతో ఉంటుంది. వెనుక చక్రాలు దిగబడినప్పుడు, ఒడ్లు ఎక్కించే సమయంలో పికప్ ఒత్తిడితో ముందు భాగం లేచి ట్రాక్టర్ పక్కకు తిరిగిపోవడం, లేదా బోర్ల పడడం జరుగుతుంది. ట్రాక్టరు వెనుక తగిలించే పనిముట్లు తక్కువ ఎత్తులో తగిలించి ఉంటే ముందు భాగం పైకి లేచినప్పుడు వెనుక భాగం వాలిపోకుండా ఆ పనిముట్టు భూమిని(నేల) తాకి కొంత వరకు నియంత్రించగలుగుతుంది.

## రాజీ మార్గమే సరైనది : జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : కేసుల పరిష్కారానికి రాజీమార్గమే సరైనదని జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న జిల్లా న్యాయం స్థానం నందు లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. భారీ ఎత్తున చేపడుతున్నందున వివిధ కేసుల్లో ఉన్న కక్షి దారులు తప్పని సరిగా హాజరు కావాలనాని పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్ నందు కుసులకు సంబంధించిన ఇరువర్గాల వారు పాల్గొని తమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి పౌరుడు రాజీ మార్గంను ఎంచుకునే బాధ్యత ఉందని, ఆ దిశగా పునరాలోచన చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సిబ్బంది

డోర్నకల్, డిసెంబర్ 16 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజు తండా కేజీబీవీ పాఠశాలలో శనివారం తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు, విద్యార్థుల ఫర్ఫామెన్స్ తల్లిదండ్రులకు వివరించారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు నిర్వహిస్తున్న విద్యాబోధనపై తెలిపారు. ఉపాధ్యాయులు సుధా, మంజూల, కవిత, కృష్ణ వేణి, లక్ష్మి, పరీదా, శ్రీదేవి, శ్రీలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మతోన్మాద ఫాసిజాన్ని ఐక్యంగా అడ్డుకుందాం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : మతోన్మాద ఫాసిజాన్ని ప్రజలు అడ్డుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ముదిరాజ్ భవనం నందు ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను ఆదానీ, అంబానీల వంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. దేశంలోని ప్రజల మధ్య కుల, మత విభేదాలు సృష్టిస్తూ అనేక ఇబ్బందులు పెడుతున్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగ నోటిపికేషన్లు జారీ చేయాలన్నారు. కొత్తపల్లి రవి, జగ్గన్న, వీరన్న, సూర్యం, సత్యం, వెంకటేశ్వర్లు, రాజు, యాకయ్య, కొమురయ్య పాల్గొన్నారు.


### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మర్రిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోతు హస్సేని,** W/o : **సిరి, వయస్సు :** 41 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** వెంకట్యతండ, ఆనేపురం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామ పంచాయితి ఆనేపురం శివారు వెంకట్యాతండ, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల ఆనేపురం గ్రామ శివారు వెంకట్యాతండ పరిధిలోని డోర్ నెం. 3-8/2Tలోని ఆర్.సి.సి. కప్పు నిర్మిత గృహ విస్తీర్ణం : 632-12 చ||ఫీ||, గృహముతో సహా ఖాళీ స్థల విస్తీర్ణం : 208-88 చ||గ||లు, సమము : 174-65 చ||మీ|| (Assessment No. 171), **డాక్యుమెంట్ నెం. 13113/2023** గలఅట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు:** గుగులోతు రెడ్డి గారి గృహము, **పడమర :** గ్రామ పంచాయితి రోడ్డు, **ఉత్తరం :** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** గుగులోతు చంద్రు గారి గృహము.

**దండా సుధాకర్ రావు,** అడ్వకేట్, ఖమ్మం.
**సెల్ : 9399311809**


# బీజేపీకి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

### ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశంలో ఎన్ ఏ స్టాలిన్


కేసముద్రం, డిసెంబర్ 16 : బీజేపీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్ స్టాలిన్ పిలుపునిచ్చారు. ముంబైలోని భూపే ష్ గుప్త భవన్‌లో ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జాతీ య సమితి సమావేశాలకు ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్‌ఏ స్టాలిన్ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆయన మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, ఏఐఎస్ఎఫ్ భవిష్యత్ విద్యార్థి ఉద్యమంపై చర్చించడం జరిగిందని, బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం-2020 పూర్తిగా విద్యా విధానాన్ని నిర్వీర్యం చేసేలా, విద్య కాషాయికరణ చేసేలా ఉందని, తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం.. తెలంగాణకు విద్యాసంస్థలను కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో 2024 జనవరి 12న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి గాయాలు

దంతాలపల్లి, డిసెంబర్ 16 : కారు, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన శ్రీను తన బైక్‌పై పడమటిగూడానికి వెళ్లి తీరిగి ఇంటికి వస్తుండగా, ఖమ్మం నుంచి వరంగల్‌కు వెళ్తున్న కారు ప్రమాదవ శాత్తూ ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో శ్రీను గాయాలయ్యాయి. స్థానికులు దవాఖానకు తరలించారు.

# పబ్లిక్ టాయిలెట్స్ గ్రేడింగ్ సర్వే

డోర్నకల్, డిసెంబర్ 16 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌టీఆర్, పాత గ్రామ పంచాయతీ, కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్లను శుక్రవారం కృషి ఎస్‌హెచ్‌జీ గ్రూపు మెంబరు గాయత్రీ దేవి సీటీసీలో భాగంగా గ్రేడింగ్ సర్వే చేశారు. పబ్లిక్ టాయిలెట్లలో వసతులను పరిశీలించి, స్వచ్ఛ సర్వేక్షన్ బృందంకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




మున్సిపాలిటీలో పబ్లిక్ టాయిలెట్స్ గ్రేడింగ్ సర్వే చేస్తున్న కృషి ఎస్‌హెచ్‌జీ మెంబర్ గాయత్రీ దేవి

## సీపీఎస్ రద్దు ప్రకటనపై ఉపాధ్యాయుల హర్షం

పెద్దవంగర, డిసెంబర్ 16 : అసెంబ్లీ సమావేశాల్లో సీపీఎస్ రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో శనివారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు ఎన్నో రోజులుగా సీపీఎస్ రద్దు చేయాలని ఉద్యోగ సంఘాలు పోరాట ఫలితంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, సువర్ణ, వెంకన్న, షౌకత్‌అలీ, కరుణ, యాకన్న, విజయ్, రంజత్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు


### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, బయ్యారం గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి సింగు వెంకటేశ్వర్లు, తండ్రి: జగ్గయ్య, నివాసం: గ్రామము: బయ్యారం, మండలం బయ్యారం, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 4623/2008, తేది: 20-09-2008, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమైపై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

**షెడ్యూలు ఆస్థి:** మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 270, 271, 289, 298, 299, L.P. No.1/2008/ W.R.O. ప్రకారం, రెసిడెన్షియల్ ప్లాట్ నెం.24 (Part), ఖాళీస్థల విస్తీర్ణం: 200 చ.గ.లు సమము 167.22 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 25, పడమర: 33 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 24 (Part), దక్షిణం: చాపల రాంచంద్రారెడ్డి భూమి.
తేది: 16-12-2023,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.